మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# 26న 4.20 లక్షల మొక్కలు నాటాలి

**●మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్**



టెలి కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 23 ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న నిర్వ హించ తలపెట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 4 లక్షల 20 వేల మొక్కలు నాటేం దుకు లక్ష్యంగా తీసుకోవడం జరిగిం దని, ఇందుకుగాను సంబంధిత శాఖ ల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు.బుధవారం ఆయన వివిధ అంశాలపై జిల్లా అధికారులు,మండలస్థాయి అధికారులతో టెలికాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 2,20,000 గుంతలను తవ్వడం పూర్తిచేయడం జరిగిందని, మరో మూడు రోజుల సమయం ఉన్నందున ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి గుంతల తవ్వకాన్ని పూర్తి చేయడమే కాకుండా, నిర్దేశించిన నాలుగు లక్షల ఇరవై వేలమొక్కలను నాటాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులతో పాటు, జిల్లా అటవీశాఖ అధికారి, డిఆర్‌డిఓ సైతం ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు.మొక్కలు నాటే కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులంద రిని భాగస్వామ్యం చేయాలని అన్నారు.జిల్లాలో 10లక్షల పొడవాటి మొక్కలు అందుబాటులో ఉన్నాయని,వాటిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచింగ్ చేయడమే కాకుం డా మొక్కలు నాటాలని ఆదేశించారు. సంపద వనాలలో భాగంగా జిల్లాలో 5 బ్లాకులను గుర్తించడం జరిగిందని,60ఎకరాలలో 50 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించగా శుక్రవారం నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు డిఆర్‌డిఓ,డిఎఫ్ఓ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎట్టి పరిస్థితుల్లో సంపద వనాలు పూర్తి చేయాలన్నారు. గొర్రెల పంపిణీ పథకాన్ని వేగవంతం చేయాలని, క్షేత్ర స్థాయికి ఎక్కువ మంది లబ్దిదారులను పంపించడమే కాకుండా, కొనుగోలు వేగవంతం చేయడం, రవాణాపై దృష్టి సారించాలని, చెల్లిం పులు సైతం వెంటనే చేయా లని, పంపిణీ చేసిన గొర్రెలకు సంబంధించిన వివరాల న్నింటిని ఎప్పటికప్పుడ్ డాష్ బోర్డులో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్థిక చేయూత కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన వారికి అందించిన ఆర్థిక సహా యంపంపిణీ చేసిన లబ్దిదారుల వివరాలన్నింటిని అప్‌లోడ్ చేయడం, అదేవిధంగా రెండు, మూడు రోజుల్లో కొత్తవారి జాబితాను తయారుచేసి చెక్కులతో సహా సిద్ధం గా ఉంచుకోవాలని, సంబంధిత మంత్రి, ఎమ్మె ల్యేల సమ్మతితో వాటిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. గృహలక్ష్మి పథకం కిందమిగిలి పోయిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన వారందరి వివరాలను డేటా ఎంటర్ చేయాలని, అదే విధంగా వీటన్నింటిని అప్‌లోడ్ చేయాలని,ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఈఈ వైద్యం భాస్కర్‌ను ఆదేశించారు. దళితబంధు పథకం కింద వచ్చిన దర ఖాస్తులను ఎంపిడిఓలు తక్షణమే పరిశీలించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, సంబం ధిత ఎమ్మెల్యేలతో మాట్లాడి వారి సమ్మ తితో పంపిణీకి చర్యలు చేపట్టాలని, ఈ అంశంపై ప్రత్యేక అధికారులు ఎమ్మెల్యేలతో మాట్లాడాలని చెప్పారు. సాంఘిక సంకే మ ఇంటి పట్టాలకు సంబంధించి జిల్లాలో 13 లే ఔట్లలో అనుమతులు ఇవ్వడం జరిగిందని వీటి పంపిణీకి చర్యలు చేపట్టా లన్నారు. 59వ జిఓ కింద చెల్లింపులు చేయని వారికి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. రెగ్యులరైజేషన్‌ఆఫ్ నోటరైజ్డ్ డాక్యుమెంట్ల పరిశీలన, కారుణ్య నియామకా లు, తదితర అంశాలపైఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు,స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, సంబంధితజిల్లా శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు,తహసిల్దార్‌లు తదిత రులు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# విద్యార్థులలో ప్రతిభను వెలికితీసే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** విద్యార్థులలో దాగిన ప్రతిభను గుర్తించి వాటిని వెలికితీసే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిష త్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలపై హెడ్మాస్టర్లకు ఏర్పా టు చేసిన శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణ శిబిరాన్ని పరిశీలించి శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఒక ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి వాటిని సానపట్టే విధంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులు మార్చుకోవాలని సూచించారు.6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు వారి విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉన్నతి అనే నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు లక్ష్యా అనే కార్యక్రమం ద్వారా మరింత ఖచ్చితత్వంతో లక్ష్యానికి చేరుకునే విధంగా ప్రభుత్వం ద్వారా చేపట్టడం జరిగింద న్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులు మారాల్సి ఉంటుం దన్నారు.ప్రస్తుతం సమాజంలోజరుగుతున్న పరిణామాలు,మార్పులను ఉదా హారణ చూపిస్తు విద్యాభ్యాసం జరగాలని అప్పుడే విద్యార్థులకు ఐ క్యు పవర్ పెరు గుతుం దన్నారు. ఇప్పుడు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో గుణాత్మక విద్యనుపెంచే విధంగా కృషిచేయాలని ప్రధానోపాధ్యాయులును సూచించారు.

# ఎఎన్ఎంల సమ్మెకు మద్ధతు తెలిపిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు


డికె అరుణకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎఎన్ఎంలు

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కాంట్రాక్టు ఎఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు ఎఎన్ ఎంల సమ్మెకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోనా సమయంలో ఎఎన్ఎంల శ్రమ మరువలే నిదని డికె అరుణ అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని తెలంగా రాష్ట్రం వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తా నని చెప్పి ఇచ్చి హామీని నెరవేర్చలేదని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని అన్నారు. ఎలాంటి పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించే డిమాండ్‌కు నా సహకారం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీక్షను విరమింపజేసి ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్, నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్, బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చంద్రయాన్ -3 సక్సెస్ దేశం గర్వించదగ్గ రోజు

**- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు23, ప్రభాతవార్త :** చంద్రయాన్-3 సక్సెస్ కావడం దేశానికే గర్వకారణమని ఇస్రో శాస్త్రవేత్తలక కృషి శ్రమ వల్లే సాధ్యమైందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ఈరోజు నిలిచిపోతుందన్నారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయినా తొలిదేశంగాభారత్ రికార్డు సృష్టించిందని, ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించారు.భవిష్యత్తులో ఇస్రోమరిన్నివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**


ఉద్యాన కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఉద్యాన విద్యార్థులకు ఉన్నత స్థానాలకు ఎదగా లని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు.బుధవారం వన పర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో పండ్ల తోటల నర్సరీల పెంపకంపై మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న మోజర్ల శ్రీ కొండా లక్ష్మ ణ్ ఉద్యాన విశ్వ విద్యాలయం కళాశాల విద్యా ర్థులకు మంత్రి నిరంజన్‌రెడ్డి సర్టిఫికెట్లు ప్రధా నం చేశారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు అన్న ఆలోచన లేకుండా భిన్న రంగాలలో రాణించాలని, గ్రూప్స్, సివిల్స్ ఉద్యోగాల మీద దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు. నిరంతరం ఏదో పనిలో నిమగ్నం కావాలని,జీతం మీద కాకుండా పని మీద దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. వ్యవసాయ విద్యను అభ్యసించిన వారు కలెక్టర్, ఆపై స్థాయి ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారని, వ్యవసాయ భూములు ఉన్న విద్యార్థులు వ్యవసాయం మీద దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. వ్యవసాయంపై దృష్టి సారించి విభిన్న రకాల పంటలు సాగు చేయాలని, సాగులో అద్భుతాలు సృష్టించాలని ఇతరులకు మార్గదర్శకంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఎల్‌పీసీ ఏజెంట్లను ఆదర్శంగా తీసుకుని రైతుల వద్దకు వెళ్లి వారికి పంటలసాగుపై సలహాలు ఇవ్వాలని, సొంతంగా మీరే రైతులతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టించుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ నీరజా ప్రభాకర్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ అడప కిరణ్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సర్కారు అధికారంలోకి రావడం ఖాయం : వ్యవసాయశాఖ మంత్రి

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సర్కా రు అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 187 మందికి రూ.61 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్ష న్ హాల్‌లో అంగన్వాడీ ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రజల ఆకాం క్షల మేరకు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నా మని, మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నల్లా నీళ్లు, 24 గంటల కరెంటు, ఆసరా పింఛన్లు, కేసీఆర్, న్యూట్రిషన్ కిట్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అన్నీ పార్టీలకు అతీతంగా అమలు చేస్తు న్నామని మంత్రి తెలిపారు. అంగన్వాడీల పనిని గుర్తించే వేతనాలు పెంపు చేశామని, అంగన్వాడీ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. రాష్ట్రం లో నాలుగున్నర కోట్ల జనాభాలో 9.60 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. పదేళ్ల క్రితం ఉన్న వనపర్తి.. ఇప్పుడు ఉన్న వనపర్తి వేరు అని అన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసమే ఈ అభివృద్ధి పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు ఆయ న తెలిపారు. సాగునీరు, తాగునీరు , కరెంటు కొత్త జిల్లాలలో కలెక్టరేట్లు, అన్ని గ్రామాల్లో మౌళిక సదు పాయాలకు పెట్టాల్సిన సింహభాగం ఖర్చు పూర్త యిందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తామని, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న నేపథ్యంలో ఆర్టీసీని ప్రభుత్వపరం చేశామని అన్నా రు. వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిం చామని, మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలం గాణలో అంగన్వాడీల జీతాలు ఎక్కువ ఉన్నాయ న్నారు. అర్హులైన వారందరూ ముఖ్యమంత్రి సహా యనిధి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రి అన్న క్యాంటీన్ ప్రారంభించిన ట్రస్ట్ అధినేత


మర్రన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 23 ప్రభాత వార్త:** పేదల ఆకలితీర్చడానికి రూ.5లకే మధ్యాహ్న భోజనం అందించడానికి మర్రి అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంజెఆర్ ట్రస్ట్ అధినేత, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎంజెఆర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5ల భోజనం మర్రి అన్న క్యాంటీన్‌ను ట్రస్ట్ డైరెక్టర్స్ మర్రి జమునరాణి, జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్‌లతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌జిల్లా కేంద్రంలో నలుమూ లల నుంచి వివిధ పనుల కోసం జిల్లా కేంద్రానికి వస్తు న్న పేదలు, వృద్దులకు, తినడానికి డబ్బులు లేక అర్ధ ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడానికి తన ఎంజెఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మర్రన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రూ.5లకే మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు.రోజుకు రూ.500 ల నుంచి 10వేల మంది ఆకలి తీర్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కేవలం 20-30 నిముషాల్లో వంట అయ్యే విధంగా అత్యాధునిక కిచెన్ ఏర్పాటు చేశామ న్నారు. ప్రతి రోజు అన్నం, కూర, చట్నీ, సాంబార్, పెరుగు అందజేయను న్నట్లు తెలిపారు. ఇదే కాకుండా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. సామూహిక వివాహాల తో సుమారు 800 మంది నిరుపేద ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేశామని, నిరుద్యోగ యువతీ, యువకులకు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు చేశామ న్నారు. గత కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతీ, యువకులకు అందించామన్నారు. రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం మర్రన్న క్యాంటీలో తయారు చేసిన భోజనాన్ని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యు లు, పలువురు ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


ప్రజలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయలేరు

- **-100 పడకల ఆసుపత్రిలో చావు కేకలు..**
- **- డబుల్ బెడ్‌రూం సంగతేమిటి?..**
- **- ఎన్నికల కోసమే హామీలు**
- **-అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా**


పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా మళ్లీ ఎన్నికలకు ఎలా వెళ్తారని,ఇచ్చిన హామీలను నేరవేర్చాలని అడిగితే అక్రమ అరెస్టులు చేసి అణి చివేయాలని చూస్తే సహించేది లేదని, ఎన్ని అక్రమ అరెస్టులు చేస్తే అంత ఎత్తుకు ఎదిగి బీఆర్‌ఎస్‌ను బొంద పెడుతామని అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా హెచ్చరించారు.బుధవారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్నక్యాంప్ కార్యాలయాలను శాంతియుతంగా ముట్ట డి చేసేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీ సులచే అరెస్ట్ చేయించడం ప్రజాస్వామ్యమా అని ఆయన ప్రశ్నించారు.మళ్లీ ఎన్నికల సమయం ఆస న్నం కావడంతో నల్లమల్ల ప్రాంతంలోని అమాయక ప్రజలను మోసం చేసి గద్దెనెక్కేందుకు చెన్నకేశవ స్వామి లిఫ్ట్ ఇరిగేషన్ చేపడుతున్నామని కల్లబొల్లి మాటాలు చెబుతూ టెండర్లు వేస్తున్నామని మాయ మాటలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, నేటి వరకు చెన్నకేశవ స్వామి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేం దుకు భూమి సేకరణ ప్రక్రియ మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులకు రూ.3వేల భృతిని కల్పించి బాసటగా ఉంటామన్నా సీఎం కేసీ ఆర్ మాటలు నీటి మూటలుగానే మిగిలాయని నిరు ద్యోగులకు ఉద్యోగుల కల్పన కల్పించకుండా నిరుద్యో గుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు పేరిట దళిత ఎమ్మెల్యే ఉన్న అచ్చంపేటలో ఎంతమందికి దళితబంధు ఇప్పించారని ఆయన ప్రశ్నించారు. బీసీ బంధు పథ కాన్ని ప్రవేశ పెట్టి కాగితాలకే పరిమితం చేస్తున్నా రని, ఏ ఒక్కరికి కూడా బీసీ బంధు అందించారని ఆయన ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గంలో 150 నుంచి 200 వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించారని, 15వేల మంది ధరఖాస్తు చేసుకుంటే ఎవ్వరికి పంపిణీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చకపోగా మరోసారి మోసం చేసి గద్దెనెక్కేందుకు ఊరూరా తిరుగుతూ ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టేం దుకు వస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా అచ్చంపేట నియోజకవర్గంలోకేం ద్రంలో 100 పడక ల ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు నాణ్య మైన వైద్యాన్ని అందించేందుకు అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పిస్తామని, అంగు అర్భాటంగా మంత్రి హరీష్‌రావు ఆసుపత్రిని ప్రారంభించారు తప్ప సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా విఫలమ య్యారని ఆయన ఎద్దేవా చేశారు. పురిటినొప్పులతో వచ్చిన గర్బిణీలను వైద్య సదుపాయాలు లేక మృత్యు ఒడిలోకి చేరుస్తున్న ఘనత ఈ ప్రాంత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు.ఇటీవల రోజా అనే గర్బిణీ కాన్పు కోసం ఆసుపత్రికి వస్తే ఆపరేషన్ చేసిన వైద్యులు నిర్లక్ష్యం వహించి కడుపులో దూదిని మరు వడం వల్ల అధిక రక్తస్రావం జరిగి మహిళా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇలాంటి పరిస్థి తులు స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే ఎంతో మంది గర్భి ణీలు మృత్యువాత పడుతున్న కూడా 100 పడకల ఆసుపత్రిని మెరుగుపర్చడం లేదని, సమస్యలను పరిష్కరించమని అడిగితే అక్రమ అరెస్టులు చేయడ మేమిటని ఆయన ప్రశ్నించారు.ఆయన వెంట మహి ళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి, మైనార్టీ రాష్ట్ర నాయకులు హామీద్, నాయకులు తేజస్విని, మహేష్, సాగర్, కమలక్క, మహేశ్వరి, సునిత,లక్ష్మణ్, మహేష్, ఆంజనేయులు ఉన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**


దివ్యాంగులకు ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల

**అచ్చంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త:** దివ్యాంగులను ఆదుకోవ డానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రూ.40 16లు అందించడానికి సిద్ధం చేయడంతో దివ్యాంగుల అభివృద్ధికి పెద్దపీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దివ్యాంగులు రుణ పడి ఉంటారని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు పేర్కొన్నారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన దివ్యాంగుల పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని 3986 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరి రూ.4016ల చొప్పున పెన్షన్ ప్రొసిడింగ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో దివ్యాంగులకు రూ.500ల పెన్షన్ అందిస్తే ఎక్కడ కూడా సరిపోయేవి కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రూ.1500లు పెంచి వారికి తోడుగా నిలి చారని,సీఎం కేసీఆర్ రెండవసారిగా ఎన్నికైన తర్వాత రూ.3016 లకు పెంచి వారి జీవనానికి భరోసా కల్పించారని ఆయన పేర్కొ న్నారు. అదనంగా మరో రూ.1000లు పెంచుతూ జీవో జారీ చేయడం గొప్ప విషయమన్నారు. అచ్చంపేట నియోజవర్గంలో 3986 మంది దివ్యాంగులకు లబ్ది చేకూరుతుందన్నారు. 150 బ్యాటరీ సైకిళ్లు అందించారు. 450 గజాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని నిర్మిస్తానని, భవన నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వ ల బాలరాజులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దివ్యాంగులు పేర్కొన్నారు.కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షు లు పోకల మనోహార్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, ఎంపీపీ లుశాంతభాయి,లోక్యనాయక్,భీమమ్మ, లాలుయాదవ్, కౌన్సిల ర్లు, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సమీకృత మార్కెట్ యార్డు పనులు వేగవంతం చేయాలి

**■గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**


మార్కెట్ యార్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతనిధి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో నిర్మించే సమీకృత మార్కెట్ యార్డు పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బుధవారం అలంపూర్ మున్సిపల్ కార్యాలయ దగ్గర నిర్మించే సమీకృత మార్కె ట్ యార్డు పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. 2 కోట్ల నిధులతో చేపట్టిన సమీకృత మార్కెట్ యార్డు పనులలో జాప్యం జరగకుండా వేగవంతం చేసి నాలుగు నెలల్లో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను, మున్సిపల్ కమిషనర్,కాంట్రాక్టర్లను ఆదేశించారు. స్లాబు వేసేందుకు రెండు నెలలు పడుతుందని ఇంజనీర్ కలెక్టర్‌కు తెలి పారు. అదే విధంగా గాంధీచౌక్‌నుండి హరిత హోటల్ వరకు నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయా లని, డివైడర్ కల్వర్టు పనులు సెప్టెంబర్‌లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికా రులకు ఆదేశించారు. రూ.3.50 కోట్లతో చేపట్టే 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు, కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రసాద్ స్కీం కింద నిర్మించిన భవన సముదాయా లను పరిశీలించారు. కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, మరుగుదొడ్లు, వాటర్ సప్లై, విద్యుత్ ఇతర పనులు సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని డిఈ ఏఈలను ఆదేశించారు. 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించారు. బెడ్స్, మెడికల్ ఎక్విప్‌మెంట్, క్యాజువలిటి, ఓపి, జనరల్, లేబర్ రూమ్, ఎక్స్‌రే అన్నింటిని పరిశీలించారు. కంపౌండ్ వాల్ అన్ని పనులు పూర్తి చేయాలని సూపరింటెండెంట్ శివరామ్‌ను ఆదేశించారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ నిత్యానందం, ఇఈ విజయభాస్కర్, తహసిల్దార్ మంజుల, దేవాలయ ఈఓ పురెందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన జరగాలి


మాట్లాడుతున్న డీఈవో రవీందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధనా జరగాలని, ప్రధానోపా ధ్యాయులు పాఠశాలలకు నాయకులుగా వ్యవ హరించాలని డీఈవో రవీందర్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ లోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జరిగిన మూడు రోజుల శిక్షణ ముగిం పు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది నుంచి ఉన్నత పాఠశాలలో అమలు చేయనున్న ఉన్నతి అనే కార్యక్రమం 6నుం చి9వ తరగతులకు నూతన బోధనా పీరియడ్, అభ్యసనా పీరియడ్ అని రెండు రకాలుగా విభజించుకొని పాఠ్యాంశాల సాధన జరుగుతుందన్నారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఖలక్ష్య' అనే కార్యక్రమాన్ని కూడా ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు నవంబర్ నుంచి ప్రత్యేక తరగతులు మొదలవుతాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన ప్రశ్నాపత్రాలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఒత్తిడి లేకుండా ఉత్తీర్ణులయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్ బైకాని, డీఆర్‌పీలునాగ్యానాయక్,రామకృష్ణ,కృష్ణయ్య,శంకరయ్య,హెచ్ఎంలు పాల్గొన్నారు.

# రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్

**- గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**


రైతు వేధికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్ర పాలనలో రైతులు అష్టకష్టాలు పడ్డారని, సాధించుకున్న తెలం గాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రైత న్న సంక్షేమం, అభివృద్ధి దిశగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో రైతువేదిక, రాఘాయి పల్లి, కంటోనిపల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవ నాలకు భూమి పూజ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అచ్చాలు, గోరటి శ్రీనివాస్, రామకృష్ణలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భూమి పూజ చేసి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కష్టం తెలి సిన వ్యక్తి సీఎం కేసీఆర్ కావడం మనందరి అదృష్టమని, రైతన్న సంక్షేమం కోసం రైతుబంధు,రైతుభీమా, సకాలంలో ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్, రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. సీఎం కేసీఆర్ ఒక వ్యక్తి కాదు.. ఒక శక్తి అని, పల్లెలను, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృ ద్ధిలో గ్రామాలు దూసుకెళ్తున్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, జెడ్పీటీసీ విజితారెడ్డి,ఏడీ వెంకటేశ్వర్లు, ఏఈ దుర్గప్రసాద్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఓ మంజుల, రైతు సమన్వ య సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ జయప్రకాష్, ఎంపీటీసీలు మోతిలాల్‌నాయక్, చక్రవర్తిగౌడ్, గుత్తి వెంకటయ్య, ఉప సర్పంచ్ అలివేలు, జాంక్లీ,నాయకులు జైపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, రాజునాయక్, నాగులు నాయక్, కొండలుయాదవ్, అలీ, శంషు సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఈ నెలాఖరులోపు ఇంటింటి ఓటర్ల సర్వే పూర్తి చేయాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్



బిఎల్ఓలతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఈ నెలాఖరులోపు ఓటర్ల ఇంటింటి సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బిఎల్ఓలను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్ఎస్ఆర్ 2023 ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ విడుదలపై సమావేశం నిర్వహించి ఈ నెలాఖరులోపు మార్పులు చేర్పులు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు 40 నుండి 50 ఇండ్ల వరకు బిఎల్ఓలు సర్వే చేయాలన్నారు. ఎపిక్ కార్డు కోసం వర్క్ ఆర్డర్ ఇవ్వాలన్నారు. రూట్ మ్యాప్ తయారు చేసి సెక్టోరియల్ అధికారి ఆధ్వర్యంలో ప్రణాళిక తయారు చేయాలన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు లేరని ఫారం 6,7 సరి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఆర్డీఓ రామచందర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను విస్మరించిన ప్రభుత్వానికి ఓటు వేయకండి

### బిసిసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషికుమార్



సమావేశమైన ముదిరాజ్ నాయకులు

**మక్తల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశాన్ని స్థానిక నల్లజానమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి రిషికుమార్ హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 మంది ఎమ్మెల్యేలలో ముదిరాజ్ కులానికి చెందిన ఒక్కరికి కూడా టికెట్ కేటాయించకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి రాజకీయ పార్టీ రాబోయే ఎన్నికల్లో అత్యధికంగా ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించిన పార్టీకే రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంఘం మద్దతిస్తుందని అన్నారు. ముఖ్యంగా నారాయణపేట, మక్తల్ మండలాలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లను విస్మరించిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మిగతా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడా బిసి ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో బిసి సంఘం నారాయణపేట అధ్యక్షులు సేలెటి వెంకటేష్, ఒబులాపూర్ మాజీ సర్పంచ్ తిమ్మప్ప, కారంపొండి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ వాకిటి శ్రీనివాస్, దాసరిదొడ్డి నీరటి లక్ష్మినారాయణ, రవికుమార్, రామలింగప్ప, నర్సింలు, ఆంజనేయులు, శివకుమార్, రంగప్ప, వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం



**మక్తల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులను ఈనెల 25,26న జరిగే నాభిశిలా పున: ప్రతిష్టాపన ప్రత్యేక పూజా కార్యక్రమానికి రావాలని హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబదాస్, చంద్రకాంత్‌గౌడ్, జుట్ల శంకర్, చిన్న హనుమంతు, మక్తల్ నాభిశిలా పున: ప్రతిష్టాపన కమిటి సభ్యులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి వాహనాన్ని ఢీకొట్టిన బొలెరో..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అప్పన్నపల్లి బ్రిడ్జి సమీపంలో నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సొంత వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. గొర్రెలను తీసుకు వెళ్తున్న వాహనం ఒక్కసారిగా యూ టర్న్ తీసుకోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తపల్లి గ్రామ యువత

### పార్టీలోకి ఆహ్వానించిన జడ్పీ ఛైర్మన్ సరితమ్మ



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన యువత 60 మంది కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రఫీక్ ఆధ్వర్యంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గట్టు సత్యనారాయణ, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, ఇమ్మానుయేల్, అన్వర్, నాగరాజు, దేవ, రాములు, శివ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**వనపర్తి టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్, 33వ వార్డులో బీజేపీ కాంగ్రెస్ పార్టీల నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో ఉంగ్లం తిరుమల్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిపాలన ఎంతో వైభవంగా అభివృద్ధి చెందిందని అందులో భాగస్వాములం కావాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. బాదేగౌని నరేష్ గౌడ్, రిటైర్డ్ ఆర్టీసీ హెడ్ గార్డ్ సత్యనారాయణ, సంద వెంకటేష్ (కడుకుంట్ల), రిటైర్డ్ వెటర్నరీ సూపరింటెండెంట్ గాండ్ల బాలరాజు, ప్యార్సాని పెద్దయ్య, నీలవేణి, శివలీల, కృష్ణవేణి, నిర్మల, శంకర్, లింగం, బాలకృష్ణ, శ్రీ చరణ్ గౌడ్, తేజగౌడ్, అర్జున్ రావు, సిద్దార్థ గౌడ్, బాలరాజు గౌడ్, గొడుగు ఉదయ్, 20 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో మంత్రి నిరంజన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ ఛైర్మన్ రమేష్ గౌడ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ ఇంచార్జి అరుణ్ ప్రకాష్, ఆవుల రమేష్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ పుట్టపాక మహేష్, పార్టీ సీనియర్ నాయకులు నీల స్వామి, గులాం ఖాదర్‌ఖాన్, కడెం శేఖర్, శ్రీను, సింగనమనే రాము తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# పారితోషకాలు రూ.18వేలకు పెంచాలి

### - ఆశ కార్యకర్తల కలెక్టరేట్ ముట్టడి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు23, ప్రభాతవార్త:** ఆశ కార్యకర్తల పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నూతన కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ మాట్లాడారు. 18ఏండ్ల నుంచి ఆశ వర్కర్లు గ్రామాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు అనేక ప్రభుత్వం చేపట్టిన అనేక శిక్షణలు పొందారని, రిజిస్టర్ రాయడం, సర్వేలు నిర్వహించడం, ఆన్‌లైన్ పని చేయడం, బీపీ షెగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించడంలో శిక్షణ పొందారని చెప్పారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ప్రజలకు సమయానికి అందజేస్తున్నారని, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారని కరోనా మహమ్మారిని నియంత్రించడంతో ఆశలు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఆశ కార్యకర్తలకు శ్రమభారం విపరీతంగా పెరిగిందని, పారితోషకాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశ కార్యకర్తలతో చేయిస్తున్నదన్నారు. ఇన్ని రకాల విధులు నిర్వర్తిస్తున్నా ప్రభుత్వం కేవలం రూ.9500వేతనం మాత్రమే చెల్లిస్తున్నదన్నారు. పారితోషకాలు రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేదంటే ఈనెల29జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల ముట్టడి చేస్తామని, అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే నెల11న చలో కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుసుగుణ, సాధన, జిల్లా యూనియన్ నాయకులు పద్మ, సావిత్రి, అమృత, అలివేలు, శివలీల, జయలక్ష్మి, సునీతతోపాటు ఆయా మండలాల నుంచి 300మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కొత్త పీఆర్సీ ప్రకటిస్తూ ఐఆర్ వెంటనే ఇవ్వాలి



సభ్యత్వం అందజేస్తున్న ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్

**ఉప్పునుంతల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త పిఆర్సీ కమిటిని ప్రకటిస్తూ తక్షణమే ఐఆర్‌ను ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో, రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్ల బదిలీల నోటిఫికేషన్ గత విద్యా సంవత్సరంలో వెలువడిన నేటికి కోర్టులో ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్ధితో ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతులను చేపట్టుటకు చొరవ చూపాలని అన్నారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పండితులను, పీఈటీలకు పదోన్నతులను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పిఆర్సి ఏరియర్స్ మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు, టిఎస్ జిఎల్ఐ తదితర అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసోసియేట్ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు మాట్లాడుతూ డీఎస్సీ 2023 వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 317 జిఓ ద్వారా స్థానికత కోల్పోయి ఉపాధ్యాయులకు తిరిగి సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, మండల అధ్యక్షులు విక్రమ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, జిల్లా బాధ్యులు లక్ష్మారావు, సత్యనారాయణ, గోవు సింగోటం, డా. శ్రీనివాస్, వెంకటయ్య, వీరోజి తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న గొంగళ్ల రంజిత్‌కుమార్ ఇంటింటి ప్రచారం



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** గద్వాల నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని 6వ రోజు పిల్లిగుండ్ల, ఆటోనగర్ కాలనీలో ఇంటింటి ప్రచా రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ గడప గడప తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. ఈసందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం దశాబ్దాలుగా కుటుంబ పాలనలో అభివృద్ధికి సంక్షేమానికి దూరంగా నెట్టివేయబడవద్దని రాబోయే రోజుల్లో చిత్తశుద్ధి గల బహు జన నాయకత్వం కోసం కృషి చేయడానికి కలిసికట్టుగా ముందుకెళ్తామని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాల తరున ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తున్నామని గద్వాల పట్టణ ప్రజలు ప్రశ్నించే గొంతుకలకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో గద్వాల గడ్డపై బహుజన జెండా ఎరగడం కోసం ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఈ ప్రాంత అభివృద్ధి సంక్షేమం కొరకు గద్వాల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి తాము కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు విజయ్‌కుమార్, ఆలూరు వెంకట్రాములు, వామన్‌పల్లి రంగస్వామి, పరశురాముడు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, గట్టు మండల అధ్యక్షుడు బలరాంనాయుడు, కెటిదొడ్డి మండల సమన్వయకర్తలు అంజి, భీమన్‌గౌడ్, ఏసు, దస్తగిరిగౌడ్, జ్ఞానేశ్వర్, ఉపేంద్ర, నాయకులు ఆశన్న, నేతన్న, భూపతి, లక్ష్మన్న, కృష్ణ, బీసన్న, చింతకిష్టన్న, అంజి, గజేంద్ర, గోపాల్, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వాసవిమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**దేవరకద్ర, ఆగస్టు23 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికో త్సవబ్రహ్మోత్సవాలు బుధవారం కూడ ముమ్మరంగా కొనసాగాయి. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలను స్థానిక ఆర్యవేశ్యులు ఘనంగా నిర్వహించడంఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఘనంగా ఉపదేవతా మూర్తులకు అభిషేకం:** ఈ సందర్భంగా ఉత్సవాలలోని రెండవకోజు బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మశ్రీఅలయ ప్రధాన అర్చకులు తరిమల హరిశంకరశర్మ అధ్వర్యంలో దేవస్థానంలో కొలువుదీరిన ఉపదేవతా మూర్తులకు అభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కలశపూజ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చుట్టూ కలశాలతో భక్తులు ప్రదిక్షణలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నిత్యార్చన, అష్టోత్తర కలశారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, పంచామృతాభిషేకం, పంచాభిషేకంతో మహా మంగళ హారతి తదితర పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు. విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవస్థానాన్ని రంగు రంగుల విధ్యుత్‌బల్బులతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, చంద్రయ్యశెట్టి, సాయిబాబ, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్, కిశోర్‌లతో పాటు మహిళలు, స్థానిక అర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



కలశప్రదిక్షణ నిర్వహిస్తున్న భక్తులు

## 8వ రోజు కొనసాగుతున్న సమ్మె





కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలు

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు23 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో కాంట్రాక్టు ఎఎన్ఎంలకు నోటిఫికేషన్ రద్దు చేసి ఎటువంటి రాత పరీక్షలు లేకుండా తక్షణమే రెగ్యులర్ చేయాలనే ఏకైక డిమాండ్‌తో తహసిల్దార్ కార్యాలయం పక్కన రాజీవ్ మార్గ్‌లో కొనసాగుతున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనను నిరాకరించిన ఒక సాధారణమైన పెద్దమనిషి 16 సంవత్సరాలు 20 సంవత్సరాల పైబడి కాంట్రాక్టు ఎఎన్ఎంలతో పని చేయించుకుని ఇప్పుడు కొత్తగా పరీక్షలు పెట్టి పరీక్షల్లో పాస్ అయితేనే వీళ్లకు కొలువులు అనడం తప్పు అని సాధారణమైన పెద్దమనిషి కూడా కాంట్రాక్టుఎఎన్ఎంలకే మద్దతు పలుకుతున్నారన్నారు. కాంట్రాక్టు ఎఎన్ఎంలకు రాత పరీక్షలు లేకుండానే వీళ్లను రెగ్యులర్ చేసి వీళ్లకు న్యాయం చేయాలని ఒక సాధారణమైన పెద్ద మనిషికి తెలిసినట్లు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు వైద్య ఆరోగ్య మంత్రులకు ఆఫీసర్లకు తెలియడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రెడ్ రంగన్న, కాంట్రాక్టు ఎఎన్ఎంల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సరస్వతి, భారతి, మహేశ్వరి, జయలక్ష్మి, పావని, మద్దమ్మ, అరుణ, నిర్మల, రేణుక, జ్యోతి, అనసూయ తదతరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు డికె అరుణ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి నెరవేర్చడం లేదని నిరసిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా బిజెపి నాయకులు, బిజెవైఎం నాయకులు పెదనద ఎత్తున డికె బంగ్లా నుండి ర్యాలీగా వెళ్లి గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించడానికి వెళ్తున్న బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు అరెస్టు చేసిన వారిని గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను మాట్లాడుతూ అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరని సమాధానం చెప్పలేక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా రాత్రికి రాత్రి అరెస్టులు చేయిస్తుందని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వం పోలీస్ డిపార్టుమెంట్‌ను ఉపయోగించి ప్రశ్నించే హక్కును అణిచివేస్తుందని అన్నారు. నెరవేర్చలేని హామీలను ఇచ్చి తప్పు చేసిన కెసిఆర్‌ను అరెస్టు చేయకుండా ప్రజల తరపున ప్రశ్నించే బిజెపి నాయకులను అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతుకలను నొక్కి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని పలచన చేస్తూ రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని కెసిఆర్ దివాలా తీస్తున్నారన్నారు.

## అర్చకస్వాములకు ఘన సన్మానం

**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలకేంద్రంలో బుధవారం అర్చకస్వాములకు విశ్వహిందూపరిషత్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతిరోజు ఆయా గ్రామాలలని పలు దేవాలయాలలో పూజలు చేస్తు అందరి క్షేమం కోసం పాటుపడుతూ నిత్య ఆరాధనలో ఉంటున్నందున అర్చకస్వాములకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూపరిషత్ అచలభారత సహకార్యదర్శి గుమ్మలసత్యంజి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిద గ్రామాలకు చెందిన అర్చకస్వాములు ఈ కార్యక్రమానికి హాజరై సన్మానాన్ని స్వీకరించారు.



అర్చకస్వాములకు సన్మానిస్తున్న గుమ్మల సత్యం జీ

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



విద్యార్థులతో కలిసి చంద్రయాన్-3 ల్యాండర్‌ను వీక్షిస్తున్న డీఈవో రవీందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నుంచి పంపిన చంద్రయాన్-3 విక్రం ల్యాండర్ చంద్రుడిపై దిగే అపురూప ఘట్టాన్ని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ విద్యార్థుల సమక్షంలో తిలకించారు. ఈమేరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసెడిన్షియల్ గురుకుల పాఠశాల రాంరెడ్డిగూడెం నుంచి విద్యార్థులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. విద్యార్థులు అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. దేశాభివృద్ధికి శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో బాలుయాదవ్ బైకాని, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ పాల్గొన్నారు.

## మూడె నెలలైనా గొర్రెల పంపిణీ జరగలే..

### - బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతి



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు23, ప్రభాతవార్త:** గొర్రెల పంపిణీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని, యాదవ సోదరులకు అన్యాయం చేస్తున్నదని ఆరోపిస్తూ బీజేపీ పాలమూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. సుమారు 44వేల డీడీలు, కొంత మంది ఆర్టీజీఎస్ రూపంలో ప్రభుత్వానికి డబ్బులు కట్టినా గొర్రె లను పంపిణీ చేయలేదన్నారు. గొర్రెలు అందనివారికి సర్కార్ నుంచి డబ్బులు వాపస్ ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. ఈమేరకు పశుసంవర్ధకశాఖ జేడీకి కూడా వినతి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణా ధ్యక్షుడు నారాయణయాదవ్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌యాదవ్, నాయకులు కాటంనాగరాజు, శ్రీశైలం యాదవ్, వెంకటేశ్ యాదవ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం కొండ ప్రశాంత్‌రెడ్డి దరఖాస్తు



**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి బుధవారం దరఖాస్తు చేసుకొన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొండ ప్రశాంత్‌రెడ్డి పార్టీ నాయకులు, తన అనుచరులతో కలసి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌కు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పెద్దఎత్తున నినాదాలిచ్చారు. అక్కడ మీడియాతో కూడ కొండ ప్రశాంత్‌రెడి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమాజీ యంపీపీభారతమ్మ, మైనార్టీ అధ్యక్షుడు మొహ్మద్ సాదిక్, దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షుడు కుర్వరాందాసు, నాయకులు రాఘవేంధర్‌రెడ్డి, నాగిరెడ్డి, శెట్టిశేఖర్, జగదీశ్వర్‌రెడ్డి, నర్వశ్రీనివాస్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, నెల్లికొండి సర్పంచ్ వెంకటేశ్, లక్ష్మీకాంతరెడ్డి, రాజు, అంజి, చంటి, మహేశ్, వీరేశ్‌లతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 27.3 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర, ఆగస్టు23 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్ సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు గత కొన్నిరోజులుగా తరలిస్తున్నారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. బుదవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 27.3 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 4.9 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

**ఆయకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టునుండి గత కొన్ని రోజులుగా ఆయకట్టుకు నీటిపరఫరా కొనసాగుతుంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు ఈ నీటిని నీటిసరఫరా చేస్తున్నారు.

## ఎమ్మెల్యేల సీట్ల కెటాయింపులో ముదిరాజ్‌లకు అన్యాయం చేసిన బీఆర్ఎస్

**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెలే ్యల జాబితాలో ముదిరాజ్‌లకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ముదారిజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమూరి శ్రీనివాసులు ఆవేధన వ్యక్తపరిచారు. తెలంగాణలో దాదాపు దాదాపు 60లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్నారన్నారు. ఇంత ఓటుబ్యాంకు ఉన్నప్పుడు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడ ముదిరాజ్‌లకు కెటింయించకపోవడ ం ఎంతవరకు సమంజమన్నారు. ఇది మంచి పద్దతికాదన్నారు.

## డా.బీఆర్ఆర్ కళాశాలలో ఎమ్మెస్సీ బోటనీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని డా. బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 2023-24సంవత్సరం నుంచి ఎమ్మెస్సీ వృక్షశాస్త్రం కోర్సు ప్రారంభమైనట్లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అప్పీయ చిన్నమ్మ తెలిపారు. సీపీజీఈటీ -2023 ద్వారా ద్వారా ఎమ్మెస్సీ వృక్షశాస్త్ర ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, కౌన్సెలింగ్‌లో పాల్గొను విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వృక్షశాస్త్ర విభాగాధిపతి పి శ్రీనివాసులు సూచించారు. అంతర్జాతీయ గుర్తింపు పొంది తెలంగాణ స్టేట్ హెర్బేరియం, తెలంగాణ బొటానికల్ గార్డెన్ , జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యాకేంద్రం ఉన్నదని, అన్ని రకాల అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉందని, కౌన్సెలింగ్‌లో మొదటి ఆప్షన్‌గా డా. బీఆర్ఆర్ కళాశాలనుఎంపికి చేసుకోవాలని డా. బి సదాశివయ్య సూచించారు.

## ముగిసిన పీజీ 4వ సెమిస్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఈనెల 10న ప్రారంభమైన పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలో బుధవారంతో ముగిశాయి. ఈమేరకు ఎంఎస్‌డబ్ల్యూ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఎంబీఏ, కెమిస్ట్రీ, పొలిటికల్ సైన్స్, జూవాలజి, మొదలగు సబ్జెక్టులకు పరీక్షలు ముగిశాయి. బుధవారం పరీక్షా కేంద్రాలను పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ చంద్రకిరణ్, అబ్జర్వర్ అనురాధ, అకాడమిక్ కో ఆర్డినేటర్ గౌస్ మొయినోద్దీన్ పర్యవేక్షించారు.



## ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి

### శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయ ముఖద్వారా పున:ప్రతిష్ట



**కల్వకుర్తి, ఆగస్టు23 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనసరించాలని, అప్పుడే అధ్యాత్మికతతో కూడిన జీవితానికి సార్ధకత లభిస్తోందని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ ముఖ ద్వారా పున:ప్రతిష్ట,గోశాల నిర్మాణ కొరకు దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలంలు భూమి పూజ చేసి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని,అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వర్కాల భాస్కర్‌రెడ్డి, భగత్‌సింగ్, చెన్నారం, వెంకటేష్, వెంకటేష్‌చారి, కుంభం కృష్ణయ్య, రాంచందర్ సింగ్, మదన మురళి, నరేష్, రుక్కుల్‌గౌడ్, సత్యం, మొగులాల్, బృంగి ప్రవీణ్, దాచేపల్లి రమేష్, దేవాలయ కమిటీ సభ్యుల, భక్తులు తదితరులు ఉన్నారు.

## విధాన్ సభ ప్రవాస్ యోజన కార్యక్రమానికి హాజరైన కర్ణాటక ఎమ్మెల్సీ



**కేటిదొడ్డి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కెటిదొడ్డి మండల అధ్య క్షులు మహానందిరెడ్డి ఆధ్వర్యంలో విధాన్ సభ ప్రవాస్ యోజన కార్యక్రమం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక శివమొగ్గ ఎమ్మెల్సీ అరుణ్ హాజరయ్యారు. అదేవిధంగా కెటిదొడ్డి మండలానికి మొట్ట మొదటిసారి వచ్చిన ఈ సందర్భంగా ఆయనకు బిజెపి మండల అధ్యక్షులు నాయకులు పూలబొకే, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ 2023లో గద్వాల నియోజకవర్గంలో డికె అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అలాగే తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పని చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరవేయాలని ఈ అవినీతి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాడాలని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని దీనికోసం కార్యకర్తలందరు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్దారెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, గుంతబాయి శ్రీను, ఆర్కెఖుష, తిరుపతి శ్రీపాదరెడ్డి, జంగిలప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3 విజయవంతం.. సంబరాల్లో మండల ప్రజలు



**మాగనూరు,ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఇస్రో విజయవంతం భారతీయుల సొంతం. నేడు చంద్రయాన్ 3 విజయంతం కావడంతో మాగనూరు మండలంలోని గ్రామప్రజలు భారతదేశంలోని శాస్త్రవేత్తలు బుధవారం దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 ప్రపంచంలోకెల్లా మొదటి దేశంగా అతి తక్కువ ఖర్చుతో చంద్రుడిపై కాలుమోపడంపై దేశంలోని ప్రజలందరు గర్వించదగ్గ విషయమని శాస్త్రవేత్తలు పడ్డ కష్టం విజయవంతం కావడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భారతదేశం ప్రపంచంలోకెల్లా ఒక తిరుగులేని ఘట్టాన్ని చేసిందని శాస్త్రవేత్తలు అందరు అహర్నిశలు కష్టపడి విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆనందంగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తూ అందరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీను, సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ ఆంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** ముచ్చటగా మూడోసారి తెలంగాణ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నేత దాడి యోగానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో రాకెట్ వేగంతో దూసుకెళ్లిందని ఆయన అన్నారు. రెండవసారి వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. మంత్రిని సన్మానించిన వారిలో వనపర్తి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ ఎంఎ లతీఫ్, బలిజపల్లి శరత్ కుమార్, తాటిపాముల గ్రామ బీఆర్ఎస్‌నాయకులు గంధం విష్ణు, బండారు రాముడు, గంధం కురుమన్న తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై యుద్ధం వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎస్పీ

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జెఎస్ రాములు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై యుద్ధం వాల్ పోస్టర్‌ను ఎస్పీ రక్షిత కె.మూర్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... యువత ఆన్‌లైన్ మోసాల బారిన పడి మోసపోవద్దని ఆమె అన్నారు. యువత ఆన్‌లైన్ బెట్టింగులు,లోన్ యాప్‌ల మాయలో పడిజీవితాలు నాశనం చేసుకోరాదని సూచించారు.నీలి రంగు లింకులను క్లిక్ చేయరాదని, ఓటీపీలు వ్యక్తిగత సమాచారం ఎవరు అడిగినా చెప్పరాదని ఎస్పీ అన్నారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు,యువతకు ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు తెలిపారు.



## కారుణ్య నియామకం పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలి

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** కారుణ్య నియామకం పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. సర్వీసులో ఉంటూ మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల కొరకు ఎదురుచూస్తున్న 19 మందికి బుధవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... వనపర్తి జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల్లో పని చేస్తు మరణించిన వారికి వారి వారసులకు విద్యార్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగంలో నియామకాలు ఉంటాయని, ఈ రోజు జిల్లాలో మొత్తం 19 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిపారు.ఇందులో 11 మందికి రెవెన్యూ శాఖలో, ఎస్సీ కార్పోరేషన్‌లో2,జిల్లా సహకార సంఘం కార్యాలయంలో 2, మిగిలినవి ట్రెజరీ, ట్రాన్స్‌ఫోర్టు, వైద్య ఆరోగ్య శాఖ,ఇరిగేషన్, శాఖలకు ఒక్కో పోస్టు చొప్పున కేటాయించారు. కారుణ్య నియామకాలు పొందిన వారు నిజాయితీతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు.అనంతరం జిల్లా పంచాయతీ రాజ్ శాఖలో 6 మంది జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రెగ్యులరైజ్ ఉత్తర్వులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు వారి పని తీరు ప్రామాణికంగా రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 32 మంది జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రెగ్యులరైజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ తిరుపతి రావు, డీపీవో సురేష్ పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### పరిపాలన దక్షత, ముందు చూపుతో 33 జిల్లాలు ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ : మంత్రి

**వనపర్తి టౌన్,ఆగస్టు23, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన దక్షత, ముందుచూపుతో 33 జిల్లాలు ఏర్పాటు చేసి , ప్రతి జిల్లాకు 50నుండి 55 జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలో రోడ్ల భవనాల శాఖ పర్య వేక్షక ఇంజనీరు నూతన కార్యాలయ భవనానికి రాష్ట్ర మంత్రి , జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని జిల్లాల్లో ప్రజల సౌలభ్యం కొరకుజిల్లా స్థాయి కార్యాలయాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లాలో సైతం 50 నుండి 55 వరకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఒకప్పుడు ప్రజలు మారుమూల గ్రామాల నుండి తమ అవసరాల కొరకు జిల్లా కేంద్రాలకు వెళ్లితే ఎంతో అసౌకర్యం, ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు అధికారులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడేది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పరిపాలన దక్షతతో నేడు అన్ని జిల్లాలకు జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయని దాని మూలంగా సత్వర పనులు జరగడమే కాకుండా అనేక రకాల ఉపాధి,పర్యవేక్షణ పెరిగి సత్వర పనులు పూర్తి కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌ఈ ఆర్అండ్‌బి యం నర్సింగమ్, మున్సిసల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటిశ్రీధర్, కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, డిప్యూటీ ఈఈదానయ్య ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### - మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామీణ స్థాయి క్రీడలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నదని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలను బుధవారం ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, డీవైఎఫ్‌వో సుధీర్ కుమార్‌రెడ్డితో కలిసి వాకిటి శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని, క్రికెట్ కిట్లను వాలీబాల్ కిట్లను హకీ స్టిక్కులను అందజేయడం జరిగిందన్నారు. జాతీయ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన సెపక్తక్రా కెప్టెన్ ఘణపురానికి చెందిన మౌనికకు రూ.3 లక్షలు, వాలీబాల్ లో సత్తా చాటిన క్రీడాకారుడు పెబ్బేరు యశ్వంత్‌కు రూ.3 లక్షలు, వనపర్తి చెందిన భరత్‌కు రూ.2 లక్షలు సీఎం ప్రత్యేక నిధుల నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంజూరు చేయించారని ఆయన తెలిపారు. వనపర్తి ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించడానికి మంత్రి కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. అనంతరం ఆయన క్రీడా కారులను పరిచయం చేసుకుని ప్రోత్సాహించారు.ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర ఆటల పోటీలలో ఆడి ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ గాయత్రి, హెచ్‌ఎంలు చంద్రశేఖర్, గణేష్, పీడీ శ్రీనివాస్ రెడ్డి, పీఈటీలు ఫారుఖ్, ఈశ్వరమ్మ, శేఖర్, పద్మ, స్వామి, వెంకట్, శిరీష, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**అమరచింత ,ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఏళ్లు గడుస్తున్న హద్దులు చూపడంలో ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు విఫలం అయ్యారని వనపర్తి జిల్లా సీపీఎం కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పట్టాలు పొందిన లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండి జబ్బార్ మాట్లాడుతూ... అమరచింత పట్టణంలో ఇండ్లు లేని పేదలకు పట్టాలు పొంది ఏండ్లు గడుస్తున్నా హద్దులు చూపకుండా ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు,మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి, రెవెన్యూ అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు అందించిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇల్లు లేని పేదలు అమరచింత పట్టణంలో సర్వే నంబర్ 586, 87 ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకని 350 రోజులుగా నివాసం ఉంటున్న అధికారులు పట్టించుకోకపోవడంబాధకరమని ఆయనఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దుంపాయికుంటలో 480 మందికి పట్టాలు పంపిణీ చేసిన రెవెన్యూ అధికారులు 280 మంది లబ్ధిదారుల సర్వే చేయడం అన్యాయమని, తక్షణమే అధికారులు సర్వే రద్దు చేసి గుడిసెలు వేసుకున్న లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, కలెక్టర్ జోక్యం చేసుకుని పేదలకు న్యాయం చేయాలని లేనిచో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎండి మహబూబ్, సీపీఎం అమరచింత మండలం కార్యదర్శి జీఎస్ గోపి,సీపీఎం జిల్లానాయకులు వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, అజయ్, శ్యాం సుందర్, విజయ్, రాజు, రవి, అనంతమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

## బాధిత జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం

**వనపర్తి టౌన్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాల నుండి వనపర్తి జిల్లాకు చెందిన ముగ్గురు జర్నలిస్టులు గుండెపోటుతో మృతి చెందగా మరో జర్నలిస్టు ప్రాణాలు కోల్పోయాడు. మృతి చెందిన నలుగురు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు తెలంగాణ జర్నలిస్టు సహాయ నిధి కింద తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ చేతుల మీదుగా బుధవారం రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరచింత పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సయ్యద్ కుటుంబానికి, ఆత్మకూరు పట్టణానికి చెందిన స్టూడియో ఎన్ రిపోర్టర్ శ్రీనివాసులు,అమరచింతకు చెందిన మాటీవీ విలేకరి శేఖర్, శ్రీరంగాపురంకి చెందిన ఆంధ్రప్రభ విలేఖరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు చెక్కులను స్వీకరించారు. అలాగే ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న కన్నాపురం వార్త విలేఖరి రూబీ రూ.50వేల చెక్కును మీడియా అకాడమీ ద్వారా అందజేయడం జరిగింది.జర్నలిస్టు కుటుంబాలకు టీయూడబ్ల్యూజే 143 యూనియన్ అండగా నిలిచి ఆర్థిక సహాయం కోసం మీడియా అక్కడ దరఖాస్తు సమర్పించి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చెక్కులను ఇప్పించడంతో పాటు రూ.3వేల చొప్పున ఐదేళ్ల పాటు పింఛన్ వచ్చే విధంగాకృషి చేసిన టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నాయకులకు, తెలంగాణ మీడియా అకాడమీకి ఈ సందర్భంగా ఆ కుటుంబాల సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే హెచ్143 జిల్లా అధ్యక్షులు పోతుల రాము, ఆత్మకూరు నాయకులు తిరుమలేష్, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి, పలువురు విలేకర్లు భాషా, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధిత జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న మీడియా అకాడమీ నాయకులు

## బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

### ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో సీపీఐ పార్టీ నాయకుల చేరికలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండల సీపీఐ కార్యదర్శి ఖాజా, ఫ్రూట్ అసోసియేషన్ సభ్యులు మైను, నవాజ్,షాకేర్‌తో పాటుతుడుకుర్తి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని,ప్రధానిగా సీఎంకేసీఆర్‌ను ప్రజలుఅకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు.కార్యక్రమంలో పలువురునాయకులు తదితరులు ఉన్నారు.



## చురుకుగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**లింగాల,ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 9వ వార్డులో ఎస్‌డిఎఫ్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు చాలా చురుకుగా కొనసాగుతున్నాయని మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య అన్నారు. బుధవారం 9వ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధులతో గ్రామంలోని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు నిర్మాణం పనులు చేపడుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు ఎక్కువగా అభివృద్ధి చెందాయని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా..

### -ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని దర్శన్‌గడ్డ చెందిన రోజా ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్తే డాక్టర్ల నిర్లక్ష్యానికి మృతి చెందడంతోబుధవారంఅంబేద్కర్ చౌరస్తాలోమృతురాలి కుటుంబ సభ్యులు చేపడుతున్న ధర్నాను తెలుసుకొని అక్కడికి చేరుకొని మృతు రాలి కుటుంబాన్ని పరామర్శించికుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వ విఫ్,అచ్చంపేటఎమ్మెల్యేగువ్వల బాలరాజు భరోసా కల్పించారు. నిర్లక్ష్యంగావ్యవహరించిన వైద్యులపైచర్యలుతీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## తహసీల్దార్‌కు వీడ్కోలు సమావేశం



**అచ్చంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన రాజునాయక్ బదిలీపై వెళ్లడంతో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రాజునాయక్‌ను ఎంపీపీ భీమమ్మలాలుయాదవ్, జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్‌సభ్యులు హామీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డిలతో పలువురు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తహసీల్దార్ రాజునాయక్ మండలంలో నెలకొన్న భూ సమస్యలను చాకచక్యంగా పరిష్కరించి రైతులకు ఎలాంటి భూ సమస్యల, భూ తగాదాలు లేకుండా పరిష్కరించి రైతుల మన్ననలను పొందారని పేర్కొన్నారు. సమస్యపై వచ్చిన రైతులను కార్యాలయాల చుట్టు తిప్పకుండా సమస్య పరిష్కారం చేస్తూ రైతులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించి రైతు బిడ్డగా పేరు తెచ్చుకున్నార న్నారు. తహసీల్దార్‌ను సన్మానించిన వారిలో ఎంపీడీఓ విజయభాస్కర్, డీటీ వెంకటరమణ, ఏఓ తనూజరాజ్, నాయకులు కృష్ణారెడ్డి, పండిత్‌రావు, గణేష్‌రావు,పుల్లయ్యాయాదవ్,ప్రవీణ్‌రెడ్డి,తిరుపతయ్య, వెంకటేశ్వర్ రావు,రవి, ఎల్లగౌడ్, రమేష్, నారాయణరావు, పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** చంద్రాయన్-3 విక్రమ్ ల్యాండర్ బుధవారం జాబిల్లి మీద విజయవంతం కావాలని కల్వకుర్తి పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ నర్సింహ్మా ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మైసమ్మ దేవాలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచాఇ, సీనియన్ నాయకులు దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, వివేకానంద, శ్రీధర్, నరేష్‌గౌడ్, అభిలాష్, శేఖర్‌రెడ్డి, శ్రీకర్, సాయి, శ్రీను, రాము,యాదగిరి, రాజేష్‌చారి,కిశోర్‌తో పాటు పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకొనిచంద్రాయన్-3 విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు గావించారు. సాయంత్రం 6.04కు చంద్రాయన్ విజయవంతం కావడంతో మేరా భారత్ మహాన్ అంటూ బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత



పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడి రూ.11,500లు విలువ చేసే సౌండ్ బాక్స్‌ను బహుకరించారు. ఎల్లికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సౌండ్‌బాక్స్‌ను ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి వెంకటయ్య, నాయకులు పాలాది శివకృష్ణ, వెల్జర్ల, యాదయ్య, పవన్, ఈడమోని పరుశరాం, పాలాది శ్రీను, రామకృష్ణ, కొట్లమల్లేష్‌యాదవ్,శివయాదవ్, పాఠశాల చైర్మన్ బ్రహ్మం, ఉపాధ్యాయులు నీరటి రవీందర్, లక్ష్మణ్, వాసునాయక్ తదితరులు ఉన్నారు.

## యాదాద్రిలో హరినామ సంకీర్తన భజనలు



యాదాద్రిగుట్ట హరినామ సంకీర్తనకు హాజరైన వెల్దండ మండల భజన పరులు

**వెల్దండ, ఆగస్టు 23 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ, ధర్మదాయ శాఖ భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో యాదగిరి గుట్టలో నిర్వహిస్తున్న శ్రావణమాసం హరినామ సంకీర్తన భజనలకు వెల్దండ మండల కేంద్రానికి చెందిన రామాచారి ఆధ్వర్యంలో భజనపరులు పాల్గొని సంకర్తీన భజనలు చేశారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు భజన పరులను శాలువాలతో సన్మానించి అభినందించారు. పాల్గొన్న వారిలో జగన్‌చారి,రమేష్, బాలస్వామిగౌడ్, వీరారెడ్డి,నాగయ్యగౌడ్, ఆంజనేయులు, కృష్ణయ్య, వెంకట్‌నారి, అంజయ్య, లింగం, సత్యనారాయణ, ముత్యాలు తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ పనులు వేగవంతం చేయాలి



**కోయిల్‌కొండ,ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల కొండలో ప్రసిద్ధి గాంచిన ఆది ఆంజనేయస్వామి దేవాలయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సర్పంచ్ బి.కృష్ణ సూచించారు. బుధవారం ఆయన ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న నిర్మాణం పనులను పరిశీలించారు. పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పనులను పరిశీలించడం జరిగిందన్నారు. దేవాలయం నిర్మాణం పనులు వేగవంతం చేసేలా సంబంధిత కాంట్రాక్టర్ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు డిఎం రాఘవేంద్రరావు, వార్డు సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

**● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ● భూత్పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**భూత్పూర్, ఆగస్టు23 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలనలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. కెసిఆర్ అనే వ్యక్తి లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదని, తండాలు అభివృద్ధి చెందేవే కాదని అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డిలతో కలిసి భూత్పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించారు. భూత్పూర్ మండలం రావులపల్లిలో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. మండలంలోని కరివెనలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని సిద్ధాయపల్లి డబుల్ బెడ్ ఇళ్ల సముదాయంలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. మొహ్మద్ అబ్దుల్ రబ్ హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇదే వార్డు రాందాస్ తండాకు రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు, కల్వర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. రాందాస్ తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 28లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మౌలిక వసతులతో అత్యాధునికంగా రూపుదిద్దుకున్న పాఠశాలను ఎమ్మెల్యే ఆల జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని, అమలు చేయని పథకాలు సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణలో అమలు జరుగుతున్నాయన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 12 వేల 500ల మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో రూ. లక్ష 1116 అందించామని పేర్కొన్నారు. 65 వేల మంది రైతులకు రైతుబంధు కింద ఎకరాకు రూ. 10 వేలు అందించామని తెలిపారు. ఇటువంటి పథకాలు బిజెపి పాలిత 19 రాష్ట్రాలలో లేవని అన్నారు. సీఎం కెసిఆర్ అపర భగీరథుడిగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పుణ్యమా అంటూ పల్లెలు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. గ్రామాల్లోకి జలకళ ఉట్టిపడుతుందని చెప్పారు. విద్యకు తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని తాను నియోజకవర్గంలో 6 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని చెప్పారు. కల్లబొల్లి మాటలు చెప్పే రాజకీయ పార్టీలను నమ్మకుండా పనిచేసే ప్రభుత్వాన్ని బలపర్చాలని సూచించారు.

**కెసిఆర్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి : జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**

తెలంగాణలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాబోయే సీఎం కెసిఆర్‌అని కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిని చూసి అభ్యర్థుల్ని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ బాలకోటి, ఎంఈఓ నాగయ్యలు ప్రసంగించగా, ఎంపిపి ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డి, జోళ్ల మత్స్య సహకార సంఘం ఛైర్మన్ మానెమోని సత్యనారాయణ, ముడా డైరెక్టర్‌లు సత్తూరుచంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, సింగిల్‌విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు సత్తూరు నారాయణగౌడ్, టి. మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాసురెడ్డి, మూస బాలస్వామి, బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డంప్రేమ్, గడ్డం నర్సింహ, ఆగిరి సత్యం, ఆగిరి వెంకటేష్‌తో పాటు సిఆర్పీలు ఇక్రమ్, ఠాగూర్, పిఆర్‌టియు నాయకులు యాదయ్య, సత్తూరు బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మ







# గృహలక్ష్మి పథకంలో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం తగదు

**● కలెక్టర్లకే మంజూరు అధికారాలు ఇవ్వాలి ● ఎంపిడిఓకు బీఎస్పీ పార్టీ నాయకుల వినతి**

**ఇటిక్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** గ్రామాలలో ఇళ్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించనుండగా గృహలక్ష్మి పథకం మంజూరులో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం ఉండరాదని జిల్లా కలెక్టర్‌లకే మంజూరు అధికారాలు ఇవ్వాలని గురువారం బీఎస్పీపార్టీ జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ, ఉపాధ్యక్షులు మణికుమార్, అలంపూర్ తాలూకా అధ్యక్షులు తిరుపాల్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ రాఘవకు వినతి పత్రం ఇచ్చారు. ఇప్పటికే గ్రామాలలో ఇల్లులేని నిరుపేదలు ప్రభుత్వం ఇచ్చే 3 లక్షల రూపాయల ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తులు చేసుకున్నారని అర్హులైన వారికి మంజూరు చేసేందుకు ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించిందని కాని మంజూరులో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం తగదని వారు మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు పేద ప్రజలకు నిర్మిస్తామని చెప్పి 9 సంవత్సరాలు దాటిన తర్వాత మాట మార్చి మూడు లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణాలకు ఏ మాత్రం సరిపోవని ఇప్పటికే ప్రభుత్వం కొన్నిచోట్ల డబుల్ బెడ్ రూం ఇండ్లకు ప్రభుత్వం ఎక్కువగా ఇంటికి ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసిందని తీరా ఇప్పుడు మాత్రం మూడు లక్షలు ఇస్తానని ప్రజలను మోసం చేయడమేనని వారు విమర్శించారు. గృహలక్ష్మి పథకం పేరుతో మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో పేద ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. అదేవిధంగా ఇండ్లు రాని లబ్ధిదారుల జాబితాను శాశ్వతంగా వెయిటింగ్ లిస్టులో పెట్టడం అంటే ప్రజలను కెసిఆర్ మోసం చేయడమేనని వారు ఆరోపించారు. ఇల్లు నిర్మించుకునేందుకు ప్రతి వారికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



ఎంపిడిఓకు వినతి పత్రం ఇస్తున్న బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు

# మధ్యంతర భృతిని ప్రకటించాలి

**పిఆర్‌టియు, టిఎస్ సిసికుంట మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి**

**చిన్నచింతకుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పిఆర్సీ కమిషన్ వేసి వెంటనే మధ్యంతర భృతిని ప్రకటిం చాలని పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ పునరుద్ధరించాలని, జిపిఎఫ్, పిఆర్‌సి బకాయిలు, డిఎ ఏరియర్స్‌ను, పెండింగ్ బిల్స్ అన్ని కూడా చెల్లించాలన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్‌లు ఆపి రేషనలైజేషన్ చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. ఈహెచ్ఎస్ కార్డు అన్ని ఆసుపత్రులలో పటిష్టంగా అమలయ్యేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. పీఈటి, పండిట్ పోస్టులు అప్‌గ్రేడేషన్, బదిలీలు ప్రమోషన్లు, 317 జిఓ ద్వారా ఇబ్బంది పడ్డ ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందే పై సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాడి ఉపాధ్యాయుల హక్కులను సాధిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, పరమేష్, మంజుల, జిల్లా బాధ్యులు శ్రీనివాస్ నీరటి, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు అందజేస్తున్న దృశ్యం

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**● జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ● మున్సిపల్ రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్**

**మక్తల్, గస్టు 23 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనిచేస్తున్న సిబ్బంది వివరాలు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్‌ను హెచ్చరించారు. మున్సిపల్ పార్టీలో పని చేసిన సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్న వివరాలను రికార్డులను పరిశీలించారు. మక్తల్ మున్సిపల్ మేనేజర్‌ను విధుల్లో నిర్లక్ష్యం, సిబ్బందిపై ఆజమాయిషీ లేకపోవడం, పన్నుల వసూళ్లు, కమర్షియల్ లైసెన్స్‌ల జారీలో జాప్యం, ఇంటి పర్మిషన్ల లొసుగుల ఆధారంగా వారిని వేధించడం, కార్యాలయానికి పనిపై వచ్చిన వారికి సరైన సమాధానం ఇవ్వకపోవడం, విషయాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వారం రోజుల కిందట మేనేజర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. సంఘటన జరిగి వారం రోజులు కాకముంటే మళ్లీ అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేయడంపై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కార్యాలయంలో అదనపు బాధ్యతలతో పనిచేస్తున్న ఇద్దరి అధికారులు నిర్దేశించిన రోజుల్లో వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మున్సిపాల్టిలో ఎంత మంది పని చేస్తున్నది, వారి పేర్లు విధుల గురించి మున్సిపల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.



## ఆకట్టుకున్న నమూనా చంద్రయాన్ ప్రయోగం



**ఉట్కూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో చంద్రయాన్ ప్రయోగం పనితీరు తెలియజేసేలా నమూనా ప్రయోగం చేయడం విద్యార్థులను ఆకట్టుకోవడం జరిగింది. బుధవారం సాయంత్రం చంద్రునిపై దిగనున్న చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆ ప్రయోగం పనితీరు, నిర్మాణం, కక్ష్యలో భ్రమణం చేసే విధానం, అక్కడ విక్రమ్ ల్యాండర్ దిగే విధానం అలాగే అది దిగిన తర్వాత ఏఏ ఉపయోగాలు ఉన్నాయి, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నమూనాలను రూపొందించి ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటన్న, సుజాత, సలాం, లియాఖత్, శ్రీనివాస్, ఆంజేయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నుంచి పంపిన చంద్రయాన్-3 విక్రం ల్యాండర్ చంద్రుడిపైదిగే అపురూప ఘట్టాన్ని జిల్లా విద్యాశాఖాధి కారి రవీందర్ విద్యార్థుల సమక్షంలో తిలకించారు. ఈమేరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసెడి న్షియల్ గురుకుల పాఠశాల రాంరెడ్డిగూడెం నుంచి విద్యార్థులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. విద్యార్థులుఅందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని శాస్త్రవేత్తలుగా ఎదిగేం దుకు కృషి చేయాలని సూచించారు. దేశాభివృద్ధికి శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో బాలు యాదవ్ బైకాని, గురుకులపాఠశాలప్రిన్సి పాల్‌వాణిశ్రీ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు23, ప్రభాతవార్త:** గొర్రెల పంపిణీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని, యాదవ సోదరులకు అన్యాయం చేస్తు న్నదని ఆరోపిస్తూ బీజేపీ పాలమూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. సుమారు 44వేల డీడీలు, కొంత మంది ఆర్టీజీఎస్ రూపంలో ప్రభుత్వానికి డబ్బులు కట్టినా గొర్రెలను పంపిణీ చేయలేదన్నారు. గొర్రెలు అందనివారికి సర్కార్‌నుంచి డబ్బులు వాపస్ ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. ఈమేరకు పశుసంవర్ధకశాఖ జేడీకి కూడా వినతి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణా ధ్యక్షుడు నారా యణయాదవ్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌యాదవ్, నాయకులు కాటంనాగరాజు, శ్రీశైలం యాదవ్, వెంకటేశ్ యాదవ్, పాల్గొన్నారు.

## నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్

**దేవరకద్ర, ఆగస్టు23 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్ సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారాకృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కుగత కొన్ని రోజులుగా తరలిస్తున్నారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. బుదవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 27.3 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థామత 32.5 ఫీట్లు. ఇంకా 4.9 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లనుతెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతు ఒడటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

## ముగిసిన పీజీ సెమిస్టర్ పరీక్షలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పాలమూరు యూని వర్సిటీ పరిధిలో ఈనెల 10న ప్రారంభమైన పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలో బుధవారంతోముగిశాయి. ఈమేరకు ఎంఎస్ డబ్ల్యూ, ఫిజిక్స్, మ్యాథ మెటిక్స్, ఎంబీఏ, కెమిస్ట్రీ, పొలిటికల్ సైన్స్, జూవాలజి, మొదలగు సబ్జెక్టులకు పరీక్షలు ముగిశాయి. బుధవారం పరీక్షాకేంద్రాలను పీజీకళాశాల ప్రిన్సి పాల్ ఎన్ చంద్రకిరణ్, అబ్జర్వర్ అనురాధ, అకాడమిక్‌కోఆర్డినేటర్ గౌస్ మొయినోద్దీన్ పర్యవేక్షించారు.

## చంద్రయాన్ 3 విజయోత్సవ ర్యాలీ



**మూసాపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతంగా చరిత్ర సృష్టించింది. జాబిల్లిపై ఇప్పటివరకు ఏ దేశం దిగని దక్షిణ ధృవంపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపి మీసం మెలేసింది. సాయంత్రం 5:44 గం.లకు లాండింగ్ ప్రక్రియ మొదలవగా 6:04 గం.లకు చందమామను చంద్రయాన్ 3 తాకి అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటి చెప్పింది. ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 ప్రయోగంతో భారత ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పారని, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మూసాపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ ఏర్పాటు చేశారు. జై భారత్ జయహో భారత్ నినాదాలు చేస్తూ టపాసులు పేల్చి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు కృష్ణ, కురుమూర్తి, సిజి మధు, సందుల ఆంజనేయులు, సతీష్, మహేందర్, ఖాజా పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



**ఇటిక్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీపై అలసత్వం వహించిన ప్రభుత్వ తీరును నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా గురువారం స్థానిక మండల పోలీసులు కొండపురం బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని, దళితబంధు, బిసిబంధు అందరికి ఇస్తామని మోసం చేస్తూ వస్తున్నారని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని అలాగే దళితబంధు, బిసిబంధు అందడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై పోలీసులను ఉపయోగించి ప్రశ్నించే బిజెపి పార్టీ గొంతులను అణిచివేస్తున్నారని వారు మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందరికి కట్టివ్వాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టయినవారిలో బిజెపి నాయకులు అబ్బుల్ల, తిమ్మారెడ్డి, జగదీష్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాజేష్, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూత్పూర్‌లో చంద్రయాన్3ని వీక్షించిన ఠాగూర్ విద్యార్థులు



**భూత్పూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** పట్టణంలో ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు బుధవారం సాయంత్రం 6 గం.లకు పాఠశాలలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్‌లో చంద్రుడి దక్షిణ ధృవంలో చంద్రయాన్ 3 ఏ రకంగా అడుగిడిందనే అంశాన్ని శ్రద్ధగా వీక్షించారు. సరిగ్గా 6:04 గం.లకు చంద్రయాన్ 3 సేఫ్‌గా ల్యాండ్ కావడాన్ని తిలకించి కేరింతలు కొట్టారు. మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. ప్రపంచం గర్వించే రీతిలో చంద్రయాన్ 3 గగనంలో దాదాపుగా 41 రోజులు ప్రయాణించి బుధవారం సురక్షితంగా చంద్రుని దక్షిణ ధృవంపై విక్రమ్ రోవర్ కాలుమోపింది అందరూ హర్షించారు. కార్యక్రమాన్ని వీక్షించే ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల ఉత్సవాలపై గ్రామస్తులతో సమావేశం

**లింగాల, ఆగస్టు 23 ప్రభాతవార్త :** బోనాల ఉత్సవాలపై బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించినట్లు సర్పంచ్ కోటేశి తిరుపతయ్య తెలిపారు. బుధవారం శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో జరగనున్న బోనాల పండుగకు శుభకృత్ నామ సంవత్సర శ్రావణ శుద్ధ ఏకాదశి పూర్వాషాఢ నక్షత్రం రోజున ఆదివారం 27న రాత్రి కోటమైసమ్మ దేవత పూజా కార్యక్రమం, 28న సోమవారం పోచమ్మల్లి బోనాలు, 29న మంగళవారం వన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు ఐక్యతతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## స్మార్ట్ ఫోన్ అప్పగింత



**చిన్నచింతకుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన అన్నమ్మ అనే వ్యక్తి మూడు నెలల క్రితం ఆటోలో వెళుతుండగా స్మార్ట్‌ఫోర్ పడిపోయింది. సిఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోగా మూడు నెలల వ్యవధిలో అతనికి స్మార్ట్‌ఫోన్‌ను బుధారం అప్పగించడం జరిగిందని ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. దీని విలువ 20 వేలు ఉంటుందని ఆయన తెలిపారు.

## కొనసాగుతున్న సమ్మె

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు23 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో కాంట్రాక్టు ఎఎన్ఎంలకు నోటిఫికేషన్ రద్దు చేసి ఎటువంటి రాత పరీక్షలు లేకుండా తక్షణమే రెగ్యులర్ చేయాలనే ఏకైక డిమాండ్‌తో తహసిల్దార్ కార్యాలయం పక్కన రాజీవ్ మార్గ్‌లో కొనసాగుతున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనను నిరాకరించిన ఒక సాధారణమైన పెద్దమనిషి 16 సంవత్సరాలు 20 సంవత్సరాల పైబడి కాంట్రాక్టు ఎఎన్ఎంలతో పని చేయించుకుని ఇప్పుడు కొత్తగా పరీక్షలు పెట్టి పరీక్షల్లో పాస్ అయితేనే వీళ్లకు కొలువులు అనడం తప్పు అని సాధారణమైన పెద్దమనిషి కూడా కాంట్రాక్టుఎఎన్ఎంలకే మద్దతు పలుకుతున్నారన్నారు. కాంట్రాక్టు ఎఎన్ఎంల కు రాత పరీక్షలు లేకుండానే వీళ్లను రెగ్యులర్ చేసి వీళ్లకు న్యాయం చేయాలని ఒక సాధారణమైన పెద్ద మనిషికి తెలిసినట్లు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి ప్రజా ప్రతినిధులకు వైద్య ఆరోగ్య మంత్రులకు ఆఫీసర్లకు తెలియడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రెడ్ రంగన్న, కాంట్రాక్టు ఎఎన్ఎంల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సరస్వతి, భారతి, మహేశ్వరి, జయలక్ష్మి, పావని, మద్దమ్మ, అరుణ, నిర్మల, రేణుక, జ్యోతి, అనసూయ పాల్గొన్నారు.